# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.23.08.2017.**

## పరిచయం ఉన్న మహిళ ఇంటిలో బంగారూ వస్తువులు దొంగిలించిన నిందితుని అరెస్ట్

### *అతని వద్దనుండి 95 గ్రాముల బంగారు వస్తువులు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.23.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఒన్ టౌన్, శివాలయం వీధిలో, శ్రీ చక్ర కాంప్లెక్స్ ముందు అనుమానాస్పదంగా తిరుగు తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితుడు తనకు పరిచయం ఉన్న పటమట పోలీస్‌స్టేషన్ పరిదిలోని ప్రసాదంపాడుకు చెందిన యువతి ఇంటికి వెళ్ళి ఆమెకు అనుమానం రాకుండా రెండు పర్యాయాలు బంగారు నగలు దొంగిలించినట్లు వెల్లడి అవ్వడంతొ అతని వద్దనుండి 95 గ్రాముల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ, దుర్గాపురానికి చెందిన కుక్కపల్లి భార్గవ్ అలియాస్ బాబి (28 సం॥) ఎసి టెక్నీషియన్‌గా పనిచేసి జీవిస్తున్నట్లు తనకు మద్యం ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడి తను సంపాదిస్తున్న ఆదాయం చాలక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో పటమట పోలీస్‌స్టేషన్ పరిదిలోని ప్రసాదంపాడుకు చెందిన తనకు పరిచయమున్న యువతి ఇంటికి నమ్మకస్యంగా వెళ్ళి సన్నిహితంగా ఉంటూ ది.14.07.2017వ తేది ఆమె ఇంటిలోని బెడ్ రూమ్ అలమారాలో పెట్టి బంగారు వస్తువులపై తన కళ్ళు పడగా వాటిని ఎలాగైనా దొంగిలించి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో తన వ్యసనాలను తీర్చుకోవాలని నిర్ణయించుకుని ఆ మరుసటి రోజు అనగా ది.15.07.2017వ తేదా ఉదయం 07.00గంటల సమయంలో ఆ యువతి ఇంటికి వెళ్ళి ఇంటిలోని బంగారు వస్తువులు దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో ఇంటిలో టి.వి చూస్తున్నట్లు నటిస్తూ ఆ యువతికి అనుమానం రాకుండా బెడ్‌రూమ్‌లోని అలమారాలోని బంగారు వస్తువులు కొన్నింటిని దొంగిలించి తన ప్యాట్ జేబులో వేసుకున్నాడు, అన్నింటిని దొంగిలిస్తే అనుమానం వస్తుందని కొన్నింటిని తీసుకుని ఆ యువతికి అనుమానం రాకుండా అక్కడ నుండి వెళ్ళిపోయినాడు. తరువాత మరలా ఆ యువతి దగ్గర ఉన్నటువంటి మిగిలిన బంగారు నగలను కూడా దొంగిలించాలని నిర్ణయించుకుని ది.17.08.2017వ తేది ఉదయం 07.00 గంటలకు మరలా ఆ యువతి ఇంటికి వెళ్ళి ఆ యువతి బాత్‌రూమ్‌లో ఉండగా మరలా బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించి మిగిలిన బంగారు నగలను కూడా దొంగిలించి తన ప్యాంట్ జేబులో వేసుకుని ఆ యువతికి అనుమానం రాకుండా అక్కడనుండి పారిపోయినాడు. ఆ తరువాత యువతికి అనుమానం వచ్చి ఫోన్ చేయగా హైదరాబాద్‌లో ఉన్నానంట్టు చెబుతూ విజయవాడలోనే తిరుగుచూ, ఆ బంగారు వస్తువులను అమ్మి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో తన జల్సాల తీర్చుకోవచ్చునని ఒన్ టౌన్, శివాలయం వీధిలో, శ్రీ చక్ర కాంప్లెక్స్ ముందు అనుమానాస్పదంగా తిరుగుతుండగా సి.సి.యస్ పోలీసువారు పట్టుకుని విచారించగా, విచారణలో బంగారు వస్తువులు దొంగిలించినట్లు వెల్లడి అవ్వడంతొ అతని వద్దనుండి 95 గ్రాముల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.23.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఒన్ టౌన్, శివాలయం వీధిలో, శ్రీ చక్ర కాంప్లెక్స్ ముందు అనుమానాస్పదంగా ఉన్న కుక్కపల్లి భార్గవ్ అలియాస్ బాబి (28 సం॥) అరెస్ట్ చేసి, అతని వద్దనుండి 95 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --